ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXVI/66/2025

రాష్ట్ర రైతాంగానికి

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 20.08.2025 (బుధవారం) నుండి 24.08.2025 (ఆదివారం)

వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో కొన్ని చోట్ల భారీ, అతి భారీ నుండి అత్యంత భారీ వర్షాలు మరియు అనేక చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 25 నుండి 31 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19 నుండి 25 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు రెండు రోజులలో (19.08.2025 మధ్యాహ్నం 0100 గంటల నుండి 21.08.2025 ఉదయం 0830 గంటల వరకు) రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి మరియు తరువాత రెండు రోజులలో (21.08.2025 ఉదయం 0830 గంటల నుండి 24.08.2025 ఉదయం 0830 గంటల వరకు) రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 24 నుండి 34 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుండి 26 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**హెచ్చరిక:**

**మొదటి రోజు:** అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

భారీ నుండి అతి భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కురిసే అవకాశం ఉంది.

**రెండవ రోజు:** భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కురిసే అవకాశం ఉంది.

**మూడవ రోజు:** ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

**నాల్గవ రోజు:** ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో కురిసే అవకాశం ఉంది.

**ఐదోవ రోజు:** **ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.**

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పొలం నుండి మురుగు నీటిని వీలైనంత వరకు త్వరగా పొలం నుండి తీసివేయాలి.
- రాబోవు ఐదు రోజులలో అక్కడక్కడ భారీ వర్షాలు మరియు అనేక చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట పొలాలలో మురుగు కాలువలు ఏర్పాటు చేసుకోవాలి.
- ఆరుతడి పంటలలో ఆఖరి అంతర కృషి తరువాత ప్రతీ 2 మీటర్లకు ఒక గొడ్డు చాలు వేసుకోవాలి.
- నీటి ముంపుకు గురైన వర్షాధార పంటలలో వర్షాలు ఆగిన తరువాత వీలైనంత త్వరగా అంతర కృషి చేసుకోవాలి.
- ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్ష సూచనలున్నందున రైతులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలు మరియు చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండవలెను. అధే విధంగా రైతులు చెట్ల క్రింద నిలబడరాదు మరియు పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల క్రింద ఉంచరాదు.

### వరి

- ప్రస్తుతం వరి పంట నారుమాడి నుండి దుబ్బుచేసే దశలో ఉన్నది.
- నీటి ముంపుకు గురి అయిన నారు మడులు మరియు వరి పొలాల నుండి మురుగు నీటిని వెంటనే తీసివేయాలి
- వర్షాలు తగ్గిన తరువాత, ఇప్పటివరకు నారు వేసుకొని రైతాంగం ఇప్పుడు కురిసిన వర్షాలను సద్వినియోగము చేసుకొని పొలాలను దమ్ము చేసి వరి పంటను నేరుగా విత్తే పద్ధతిలో సిఫార్సు చేసిన నేరు మరియు కలుపు యాజమాన్య పద్ధతులు ఉపయోగించుకొని స్వల్పకాలిక (120-125 రోజుల) వరి రకాలను విత్తుకోవటానికి అనుకూలం.
- నీటి ముంపుకు గురైన వరి పొలాలలో సల్ఫైడ్ దుష్ప్రభావం ఆశించుటకు అనుకూలం. ఈ దుష్ప్రభావం గమనించిన వరి పంటలో మొక్క వేర్లకు తగినంత గాలి తగిలే విధంగా మురుగు నీటిని తీసివేయాలి. అదేవిధంగా పొలాన్ని సన్న నెర్రెలు వచ్చే వరకూ ఆరగట్టి మళ్లీ నీరివ్వాలి.
- నాటు పెట్టిన తర్వాత ప్రతి 2మీటర్లకు కాలిబాటను తీయటం వలన గాలి వెలుతురూ బాగా ప్రసరించడంతో బాటు సుడిదోమ ఉదృతిని నివారించవచ్చు. అదేవిధంగా రైతులు ఎరువులు మరియు పురుగు మందులు పంటకు అందించడానికి సులువుగా ఉంటుంది.
- కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు ఆశించకుండా వరి పొలంగట్లను కలుపు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలి.

### ప్రత్తి

- ప్రస్తుతం పంట మొలక దశ నుండి కాయ అభివృద్ధి దశలో ఉన్నది.
- పొలం నుండి మురుగు నీటిని త్వరగా తీసివేసి వీలైనంత త్వరగా అంతర కృషి చేసుకోవాలి.
- ప్రస్తుతం కురిసిన అధిక వర్షాల వలన ప్రత్తిలో వడలు తెగులు ఆశించుటకు అనుకూలం. వర్షాలు ఆగిన తరువాత వడలు తెగులు సోకిన మొక్కల మొదళ్ళు తడిచేల 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వారం

వ్యవధిలో రెండు సార్లు మొక్కల మొదళ్ళ చుట్టూ పోయాలి. అలాగే పంట త్వరగా కోలుకోవడానికి నీటిలో కరిగే ఎరువులైన మల్టీ కె (13:0:45) లేదా 10 గ్రా. యూరియా లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పోషకాలను పంటపై పిచికారి చేయాలి.

**మొక్కజొన్న**

- ప్రస్తుతం పంట మొలక దశ నుండి కంకి ఏర్పడే దశలో ఉన్నది.
- మొక్కజొన్న శాకీయ దశలో ఎక్కువ నీటిని తట్టుకోలేదు కాబట్టి పొలం నుండి నీటిని వెంటనే తీసివేయాలి లేనట్లయితే మొక్కలు పసుపు వర్ణంలోకి మారుతాయి.
- అధిక వర్షాల వలన నేలలో భాస్వరం లోపం ఏర్పడి మొక్కలన్నీ ఊదారంగులోకి మారే అవకాశం ఉంటుంది. కావున వర్షాలు నిలిచిన తర్వాత 5 గ్రా. 19-19-19 లేదా 20 గ్రా డిఎపి మందును లీటరు నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేయాలి.

**కంది**

- ప్రస్తుతం పంట మొలక దశ నుండి కొమ్మలు ఏర్పడే దశలో ఉన్నది.
- నీటి ముంపుకు గురైన పంటలో ఫైటాఫ్తోర ఎండుతెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు గమనించినచో, నివారణకు 2 గ్రా. మెటలాక్సిల్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు మొక్క మొదళ్ళ చుట్టూ పోయాలి.

**సోయాచిక్కుడు**

- ప్రస్తుతం పంట శాకీయ దశ నుండి పూత మరియు పింద అభివృద్ధి దశలో ఉన్నది
- అధిక వర్షాల వలన పంటలో వేరుకుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు గమనించినచో, వర్షాలు నిలిచిన తరువాత 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు మొక్క మోదళ్ళ చుట్టూ పోయాలి.

**కూరగాయలు**

- అధిక వర్షాల వలన టమాట, వంగ, మిరప మరియు బంతి పంటల నారుమడులలో నారు కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం, నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు మొక్క మోదళ్ళ చుట్టూ పోయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో చిటుకు మరియు PPR
  - ఆవులు మరియు గేదెలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

# PROFESSOR JAYASHANKAR TELANGANA AGRICULTURAL UNIVERSITY

Agro Climate Research Unit (ACRU),

Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.

Bulletin No. XXXVI/66/2025

## WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

FROM DATE: 20.08.2025 (Wednesday) TO 24.08.2025 (Sunday)

Grameen Krishi Mausam Seva (GKMS Project)

INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

Weather details of past 3 days:

During last three days, heavy to very heavy and extreme rainfall occurred at few places and light to moderate rains occurred at most places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 25ºC to 31ºC and 19ºC to 25ºC respectively.

Weather forecast for the next 5 days (Based on today's forecast at 1300 hrs):

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains or thundershowers very likely to occur at many places over different parts of the state during next two days (i.e., from 1300 hrs of 19.08.2025 to 0830 hrs of 21.08.2025) and light to moderate rains or thundershowers very likely to occur at few places over different parts of the state during later three days (i.e., from 0830 hrs of 21.08.2025 to 24.08.2025). The maximum and minimum temperatures are likely to range between 24ºC to 34ºC and 20ºC to 26ºC respectively.

**Warning:**

**Day 1:** Very Heavy to Extremely Heavy Rainfall very likely to occur at isolated places in Kumarambheem Asifabad district of Telangana.

Heavy to Very Heavy Rainfall very likely to occur at isolated places in Adilabad, Mancherial districts of Telangana.

Heavy Rainfall very likely to occur at isolated places in Nirmal, Jagtial, Peddapalli, Jayashankar Bhupalpally, Mulugu, Kamareddy districts of Telangana.

Thunderstorm accompanied with Lightning and Gusty winds (30-40 kmph) very likely occur at isolated places in ALL districts of Telangana.

**Day 2:** Heavy Rainfall very likely to occur at isolated places in Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Mahabubabad districts of Telangana.

Thunderstorm accompanied with Lightning and Gusty winds (30-40 kmph) very likely occur at isolated places in ALL districts of Telangana.

**Day 3:** Thunderstorm accompanied with Lightning and Gusty winds (30-40 kmph) very likely occur at isolated places in Adilabad, Kumarambheem Asifabad, Mancherial, Nirmal, Nizamabad, Jagtial, Rajanna Sirisilla, Karimnagar, Peddapalli, Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Mahabubabad, Warangal, Hanamkonda, Jangaon, Siddipet, Rangareddy, Hyderabad, Medchal Malkajgiri districts of Telangana.

**Day 4:** Thunderstorm accompanied with Lightning and Gusty winds (30-40 kmph) very likely occur at isolated places in Adilabad, Kumarambheem Asifabad, Mancherial, Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam districts of Telangana..

**Day 5:** Thunderstorm accompanied with Lightning and Gusty winds (30-40 kmph) very likely occur at isolated places in Adilabad, Kumarambheem Asifabad, Mancherial, Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Mahabubabad, Warangal districts of Telangana

## Weather based Agro Advisories

- Drain out excess water from the field immediately wherever heavy rainfall received.
- In view of heavy rains at isolated places and light to moderate rains at most places farmers are advised to provide drainage channels in the rainfed crop fields.

- In ID crops form dead furrows/ conservation furrows after last Intercultivation to conserve the moisture.
- In water logged fields (ID crops) go for Intercultivation as early as possible under optimum moisture condition after cessation of rains.
- In view of the thunderstorm accompanied with lightning forecast, farmers are advised to move away from water bodies, electric poles and wires and further advised not to stand under the trees and don't allow the Cattle / Goats / Sheep's to take shelter under trees.

**Rice**

- The crop is at nursery stage to maximum tillering stage.
- Remove the excess water from the submerged rice nurseries and recently transplanted paddy fields immediately.
- After cessation of rains, if sufficient time is not available to raise the nursery, direct seeding of short duration varieties (120-125 days) under puddle conditions (Wet DSR) is advised with recommended water and weed management practices.
- Prevailing water logged conditions are congenial for the incidence of Sulphide Injury in rice, drain out the water from fields, then field should be dried until it gets thin hairline cracks and irrigate the field again.
- After transplanting form alleyways at 2mtrs interval to allow the free flow of the air and other natural resources, to control BPH and also help the farmer to take up the other management practices like fertilizer and pesticide application.
- Keep the paddy field bunds clean, in order to avoid Stem Borer and Blast disease during the crop season as the weeds act as alternate hosts.

**Cotton**

- The crop is at seedling stage to boll development stage.
- Drain out excess water from the fields and go for the Intercultivation as early as possible under optimum soil moisture condition.
- Prevailing excess moisture/water logged conditions are congenial for the incidence of Para Wilt in cotton. After cessation of rains, soil drench with Copper-Oxy-Chloride @ 3 g per liter of water twice at weekly interval and foliar spray of Multi-k (13:0:45) or Urea @ 10 g per liter of water twice at weekly interval.

**Maize**

- The crop is at seedling stage to silking and tasseling stage.
- Drain out excess water from the fields to control the yellowing of the maize crop due to excess moisture.
- Maize turn to Purple colour due to prevailing excess moisture conditions led to phosphorus deficiency. After cessation of rains advised to spray 19-19-19 @ 5g or DAP @ 20g per liter of water.

**Redgram**

- The crop is at seedling stage to branching stage.
- Prevailing excess moisture/water logged conditions are congenial for occurrence of Phytophthora Wilt in Redgram. To overcome drain out excess water from the fields. If incidence is noticed, after cessation of rains, soil drench with Metalaxyl @ 2g per liter of water.

**Soybean**

- The crop is at vegetative and flowering to pod elongation stage.
- Prevailing excess moisture conditions are congenial for occurrence of Root Rot in Soybean. To

overcome drain out excess water from the fields. If incidence is noticed, after cessation of rains, soil drench with Copper-Oxy-Chloride @ 3 g per liter of water.

**Vegetables**

- Heavy rains are congenial for the occurrence of damping off in nurseries of Tomato, Brinjal, Chilli and Mari Gold. To control, after cessation of rains, drench the soil with Copper-Oxy-Chloride @ 3 g per liter of water.

**Livestock**

- Prevailing weather conditions are congenial for the occurrence of
  - Ranikhet disease in poultry, ET and PPR in Sheep
  - Hemorrhagic Septicemia, Foot and mouth disease in cattle and Buffaloes. To prevent the diseases, vaccinate the animals
  - Deworming in Sheep

Principal Scientist (Agro) &
Head